మజాల రోజు ఉన్నతోన్నత రోజు జరుపుకోవటానికి విశేష శుభాకాంక్షలు బాప్‌దాదా విశేషంగా కలయిక యొక్క బహుమతి ఇవ్వటానికి వచ్చారు. ఇప్పుడు చాలా కొంచెంమంది ఉన్నారు అయినా ఎంత దూరంగా కూర్చోవలసి వస్తుంది. బుద్ధికి ప్రాప్తి లభించింది కానీ మరలా దర్శన మాత్రంగానే ఉండిపోతుంది. కలుసుకునే అవకాశం ఉండదు. కేవలం దర్శనం చేసుకుంటారు. దృష్టి దర్శనంలోకి మారిపోతుంది. అంతిమంలో కేవలం దృష్టియే లభిస్తుంది. అది భక్తిలో దర్శనం అనే మాటలలోకి మారిపోతుంది. డబల్ విదేశీయులకి ఏ విశేషమైన నషా ఉంటుంది! ఒక పాట పాడతారు కదా - ఉన్నతోన్నతమైన గోడలు, ఉన్నతోన్నతమైన సముద్రం. ప్రపంచ దేశాలకి గోడలు ఉన్నాయి. ఉన్నతోన్నతమైన దేశం యొక్క గోడలు, ధర్మం యొక్క, జ్ఞానం యొక్క, నమ్మకాల యొక్క, ఆచార వ్యవహారాల యొక్క గోడలు అన్నింటినీ దాటుకుని వచ్చారు కదా. భారతవాసీయులు కూడా కలుసుకుంటున్నారు. భారత వాసీయులకి కూడా వారసత్వం లభించింది కానీ దేశంలోనే కలుసుకున్నారు. ఇంత ఉన్నతమైన గోడలు దాటవలసిన పని లేదు. కేవలం భక్తి యొక్క గోడను దాటారు. కానీ డబల్ విదేశీ పిల్లలు అనేక రకాలైన ఎత్తు గోడలను దాటారు. అందువలన డబల్ నషా ఉంటుంది. అనేక రకాలైన పరదాల యొక్క ప్రపంచాన్ని దాటారు. అందువలన అలా దాటిన పిల్లలకు డబల్ ప్రియస్మృతులు. శ్రమ అయితే చేశారు కదా. కానీ బాబా యొక్క ప్రేమ శ్రమను మరిపింపచేసింది. మంచిది.

సర్వ శ్రేష్ఠ పూజ్యాత్మలకు, సర్వులకి లైట్, మైట్ ఇచ్చే ఉన్నతోన్నతమైన పిల్లలకు, మజాల యొక్క సంసారంలో సదా ఆత్మిక మజా జరుపుకునేవారికి, ప్రతీ రోజూ ఉత్సవంగా భావించి ఉత్సాహంలో ఉండేవారికి, బేహద్ ఈశ్వరీయ కానుకను పొందే వారికి, కల్పవృక్షంలో మెరుస్తూ ఉండే శ్రేష్ఠ సితారలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బికారిగా కాదు సదా అధికారిగా అవ్వండి ...... 27-12-83

అమరనాథుడైన శివబాబా స్వదర్శన చక్రధారి పిల్లలతో మట్లాడుతున్నారు:-

ఈరోజు విశ్వరచయిత బాబా విశ్వ పరిక్రమణ చేస్తూ కలుసుకునే స్థానంలోకి పిల్లల యొక్క ఆత్మిక సభలోకి చేరుకున్నారు. విశ్వ పరిక్రమణలో ఏమి చూశారు? దాత యొక్క పిల్లలు సర్వాత్మలూ బికారిగా అయ్యి బిక్షం అడుగుతున్నారు. కొంతమంది రాయల్ బికారీలు, కొంతమంది సాధారణ బికారీలు అందరి నోటిలో లేదా మనస్సులో ఇది ఇవ్వండి, ఇది ఇవ్వండి అనే మాట వినిపిస్తుంది. కొంతమంది ధనానికి బికారీలు, కొంతమంది సహయోగానికి బికారీలు, కొంతమంది సంబంధాలకు బికారీలు, కొంతమంది విశ్రాంతి లేదా నిద్రకు బికారీలు, కొంతమంది యుక్తికి బికారీలు, కొంతమంది దర్శనానికి బికారీలు, కొంతమంది మృత్యువుకు బికారీలు, కొంతమంది శిష్యులకి బికారీలు. ఇలా అనేక రకాలుగా బాబాతో, మహాన్ ఆత్మలతో, దేవాత్మలతో మరియు సాకార సంబంధీకులతో ఇది ఇవ్వండి, ఇది ఇవ్వండి అని బిక్షం అడుగుతున్నారు. ఈ బికారీల ప్రపంచాన్ని చూసి స్వరాజ్యాధికారుల సభలోకి చేరుకున్నారు. అధికారి మరియు ఆధీనం. బికారీ ఆత్మలలో ఎంత తేడా ఉంది. బికారీల నుండి దాత పిల్లలుగా అయిపోయారు. అధికారులైన



Created by Universal Document Converter

వారు ఇది ఇవ్వండి, అది ఇవ్వండి అంటూ సంకల్పంలో కూడా అడుక్కోరు. బికారీల మాట – “ఇవ్వండి”. అధికారులు మాట ఇవన్నీ అధికారం ఇలా అధికారి ఆత్మగా అయిపోయారా. దాత అయిన శివబాబా అడగకుండానే అవినాశి ప్రాప్తి యొక్క అధికారం స్వతహాగానే ఇచ్చేశారు. మీరందరూ ఒకే మాటలో అన్నారు సర్వఖజానాల సంసారం నీదే అని. ఒకే సంకల్పం లేదా మాట అధికారిగా చేయటానికి నిమిత్తం అయ్యింది. నాది మరియు నీది, ఈ రెండు మాటలే చక్రంలో చిక్కింప చేస్తాయి మరియు ఈ రెండు మాటలే వినాశీ దు:ఖమయ చక్రాల నుండి విడిపించి సర్వప్రాప్తులకి అధికారిగా చేస్తాయి. అనేక చక్రాలను వదిలి ఒకే స్వదర్శన చక్రం తీసుకున్నారు అంటే స్వదర్శనచక్రధారిగా అయిపోయారు. ఎప్పుడైనా ఏ రకమైన తనువు, మనస్సు, ధనం, జనం, సంబంధ సంప్రదింపుల చక్రంలో చిక్కుకుపోతున్నారంటే స్వదర్శన చక్రాన్ని వదిలేస్తున్నారు. స్వదర్శనచక్రాన్ని సదా ఒకే వ్రేలు పై చూపిస్తారు. అయిదు వ్రేళ్ళు లేదా రెండు వ్రేళ్ళు చూపించరు. ఒకే వ్రేలు అంటే ఒకే సంకల్పం – “ నేను బాబా వాడిని బాబా నా వాడు ” అని ఈ ఒకే సంకల్పం అనే ఒకే వ్రేలు పైనే స్వదర్శన చక్రం తిరుగుతుంది. ఒకటిని వదిలి అనేక సంకల్పాలలోకి వెళ్ళిపోతున్నారు. అనేక చక్రాలలో చిక్కుకునిపోతున్నారు. స్వదర్శన చక్రధారి అంటే స్వయం యొక్క దర్శనం చేసుకోవటం మరియు సదాకాలికంగా ప్రసన్నచిత్తంగా ఉండటం. ప్రసన్నచిత్తులు అంటే ఏ ప్రశ్న ఉండదు. సదా స్వదర్శనం ద్వారా ప్రసన్నచిత్తంగా అంటే సర్వప్రాప్తులకి అధికారిగా ఉంటారు. స్వప్నంలో కూడా బాబా ముందు బికారీ రూపం ఉండదు. ఈ పని చేయి లేదా చేయించు, ఈ అనుభవం చేయించు, ఈ విఘ్నం తొలగించు అని. మాస్టర్ దాతల సభలో ఏ అప్రాప్తి అయినా ఉంటుందా? అవినాశి స్వరాజ్యం ఈ రాజ్యంలో సర్వఖజానాల భండారా నిండుగా ఉంటుంది. నిండు భండారంలో ఏదైనా తక్కువగా ఉంటుందా? స్వతహాగానే అడగకుండానే అవినాశి మరియు ఇచ్చేటటువంటి దాత. వారికి చెప్పవలసిన పని లేదు. మీరు సంకల్పంలో ఆలోచించగానే కోటిరెట్లు ఎక్కువ బాబా స్వతహాగానే ఇస్తారు. సంకల్పంలో కూడా ఈ బికారీ స్థితి ఉండకూడదు. అటువంటి వారిని అధికారి అంటారు. ఇటువంటి అధికారిగా అయ్యారా? అన్నీ పొందాము అనే పాట పాడుతున్నారు కదా. లేక ఇప్పుడు ఇది పొందాలి, పొందాలి అనే ఫిర్యాదుల పాట పాడుతున్నారా ఎక్కడ స్మృతి ఉంటుందో అక్కడ ఫిర్యాదులు ఉండవు. ఎక్కడ ఫిర్యాదులు ఉంటాయో అక్కడ స్మృతి ఉండదు. అర్థమైందా.

ఒకొక్కసారి రాజ్యఅధికారి స్థితి అనే దుస్తులు తీసేసి అడుక్కునే బికారీస్థితి అనే పాత దుస్తులు ధరిస్తున్నారా. సంస్కారాల రూపి పెట్టెలో దాచి ఉంచటం లేదు కదా? పెట్టెతో పాటూ స్థితి అనే దుస్తులను కూడా కాల్చేశారా లేక జేబుఖర్చు కోసం దాచి ఉంచుకోవటం లేదు కదా! సంస్కారంలో కూడా అంశమాత్రంగా కూడా ఉండకూడదు. లేకపోతే రెండు రంగులు కలవారిగా అయిపోతారు. ఒక్కొక్కసారి బికారి, ఒక్కొక్కసారి అధికారి అందువలన సదా ఒకే శ్రేష్ఠ రంగులో ఉండండి. పంజాబ్ వారు రంగు వేసుకోవటంలో తెలివైనవారు కదా. పచ్చిరంగు గల వారు కాదు కదా. రాజస్థాన్ వారు రాజ్యాధికారులు కదా! ఆధీనత సంస్కారం గలవారు కాదు. సదా రాజ్యాధికారులు. మూడవవారు ఇండోర్ అంటే సదా మాయ ప్రభావంతో అతీతంగా ఇన్‌డోర్. అంటే లోపల సదా బాబా యొక్క ఛత్రచ్ఛాయలో ఉండేవారు వారు కూడా మాయాజీత్‌గా అయిపోయారు కదా. నాల్గవ గ్రూపు మహారాష్ట్ర అంటే మహాన్ ఆత్మ అన్నింటిలో మహాన్. సంకల్పం,

Created by Universal Document Converter

మాట, కర్మ మూడింటిలో మహాన్. మహాన్ ఆత్మలు అంటే సంపన్న ఆత్మలు. నలువైపుల నాలుగు నదులూ కలిసినవి. కానీ అందరూ సర్వప్రాప్తి స్వరూపానికి అధికారులే కదా. నలుగురి మధ్యలో అయిదవ వారు డబల్ విదేశీయులు అయిదు నదుల యొక్క కలయిక. ఎక్కడ? మధువనం యొక్క ఒడ్డున. నదులు మరియు సాగరం యొక్క కలయిక మంచిది.సదా స్వరాజ్యాధికారులకి, స్వదర్శన చక్రధారులకి సదా ప్రసన్న చిత్తంగా ఉండేవారికి, సర్వఖజానాలతో నిండుగా ఉండే మహాన్ ఆత్మలకు, బికారీ స్థితి స్వప్నంలో కూడా సమాప్తి చేసేవారికి, దాత యొక్క సంపన్న పిల్లలకు అవినాశి బాప్‌దాదా యొక్క అమరభవ యొక్క సదా సంపన్న స్వరూపాలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం - సహజ ప్రాప్తి యొక్క యుగం ....... 29-12-83

సర్వ వరదానాల దాత మనోభిరాముడైన బాబా తన వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు దయాహృదయుడు, మనోభిరాముడు బాబా తన విశాల హృదయం ఉంచుకునే వారు. ఎలాగైతే బాబా సదా విశాలహృదయులు. బేహద్ హృదయం గలవారు. అందువలనే సర్వుల మనస్సులను తీసుకునే మనోభిరాముడుగా అయ్యారు అలాగే పిల్లలు కూడా బేహద్ హృదయం, విశాల హృదయం, దాత హృదయం ఉంచుకుని సదా మానసిక సంతోషంతో పాటూ ప్రపంచాన్ని సంతోష పరుస్తున్నారు. అటువంటి అదృష్టవంతులైన ఆత్మలు. శ్రేష్టాత్మలు అయిన మీరే ప్రపంచానికి ఆధారం. మీరు మేల్కొని జాగృతిజ్యోతిగా అయినప్పుడు ప్రపంచంలోని వారు కూడా మేల్కొంటారు. మీరు నిద్రపోతే ప్రపంచం కూడా నిద్రపోతుంది. మీ యొక్క వృద్ధికళ ద్వారా సర్వాత్మలకి కళ్యాణం జరుగుతుంది. అందరికీ శక్తిననుసరించి సమయ ప్రమాణంగా ముక్తి మరియు జీవన్ముక్తి లభిస్తుంది. మీరు విశ్వంపై రాజ్యం చేస్తున్నప్పుడు సర్వాత్మలూ ముక్తి స్థితిలో ఉంటాయి. మూడు లోకాలలో మీరు రాజ్యం చేసే సమయంలో దు:ఖం, అశాంతి యొక్క నామరూపాలు ఉండవు. ఇలా సర్వాత్మలకి బాబా ద్వారా సుఖ, శాంతులను దానం ఇస్తున్నారు దాని ద్వారా చాలా సమయం ముక్తి యొక్క ఆశను పూర్తి చేసుకుంటారు. ఇలా సర్వాత్మలకి, విశ్వానికి శక్తిననుసరించి ప్రాప్తి చేయించే వారు సర్వప్రాప్తి స్వరూపులు కదా. ఎందుకంటే స్వయంగా సర్వప్రాప్తుల యొక్క దాత సర్వశక్తుల యొక్క విధాత, అవినాశి తండ్రికి పిల్లలుగా అయ్యారు. ఇటువంటి అధికారి ఆత్మలు సదా అధికారాన్ని జ్ఞాపకం ఉంచుకుంటూ శ్రేష్ట నషా మరియు సదా సంతోషం ఉంటుంది? బేహద్ హృదయం గలవారికి ఏ హద్దు యొక్క ప్రాప్తివైపు మనస్సు ఆకర్షితం అవ్వదు. సదా సహజప్రాప్తి యొక్క అనుభవీమూర్తిగా అయ్యారు లేక ఎక్కువ శ్రమ చేసిన తర్వాత కొంచెం ఫలం పొందుతున్నారు. వర్తమాన సమయం ప్రత్యక్షఫలం తినే సీజన్. ఒక శక్తిశాలి సంకల్పం లేదా కర్మ చేశారు అంటే ఆ ఒక్క బీజం ద్వారా కోట్లరెట్లు ఫలం పొందినట్లు. సీజన్ ఫలం అంటే సహజ ఫలాన్ని పొందుతున్నారా? ఫలం అనుభవం అవుతుందా లేక ఫలం వచ్చే ముందు మాయా పక్షి ఫలాన్ని సమాప్తి చేయటంలేదు కదా! ఇంత ధ్యాస ఉంటుందా! లేక శ్రమచేసి యోగంచేసి చదువుకుని శక్తిననుసరించి సేవ కూడా చేస్తూ ఎంత పొందాలి అనుకుంటున్నారో అంత పొందలేకపోతున్నారా!


Created by Universal Document Converter